హోం మంత్రిని కలిసిన చక్రవర్తి

ప్రజాశక్తి- కడియం

కడియం మండల జెఎస్‌సి ఇన్‌ఛార్జిగా ఇటీవల నియమితులైన సీనియర్ వైసిపి నాయకుడు తాడాల చక్రవర్తి హోం మంత్రి తానేటి వనితను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొవ్వూరులోని మంత్రి కార్యాలయంలో వనితను కలిసి మొక్కను అందజేశారు. పార్టీ పటిష్టతకు, వైసిపి గెలుపునకు కృషి చేయాలని చక్రవర్తికి మంత్రి వనిత సూచించారు. ఆయన వెంట వైసిపి నాయకులు ముద్దాల అను, యువనేత తాడాల అర్జున్ తదితరులున్నారు.

మంత్రి వనితకు మొక్కను అందిస్తున్న చక్రవర్తి

కార్మికుల ద్రోహి... ప్రవీణ్‌చౌదరి

- మాది కార్మికుల కోసం పోరాటం
- కార్మికులను, పోరాటాలను చులకన చేసి మాట్లాడితే సహించేది లేదు
- పేపర్ మిల్లు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల హెచ్చరిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

'కార్మిక ద్రోహి ప్రవీణ్ చౌదరి.. ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడు.. లేని పక్షంలో తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారు' అంటూ పేపర్ మిల్లు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న కార్మిక సంఘాలను, ఆ సంఘాలకు మద్దతు తెలిపిన వారిపై వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం ప్రవీణ్‌చౌదరి దిగజారుడు తనానికి నిదర్శనమని నాయకులు అన్నారు. యాజమాన్యం తొత్తులా మారి బ్రోకర్ పనులు చేస్తున్నాడంటూ నిప్పులు చెరిగారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడారు. ప్రవీణ్‌చౌదరి చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. పేపరు మిల్లులోని ఎనిమిది కార్మిక సంఘాలు ఐక్యంగా ఉన్నాయని, ఉంటాయని స్పష్టం చేశారు. కార్మిక సంఘాల ప్రతినిధులు అర్ధరాత్రి తన్నుకున్నారని, నిరసన దీక్షల ముసుగులో బిర్యానీలు తింటున్నారంటూ ప్రవీణ్‌చౌదరి చేసిన ఆరోపణలు అర్ధరహితం అన్నారు. గేటు ఎదురుగా ఉన్న సిసి ఫుటేజిని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ చౌదరి, అతని అనుచరులే బ్యానర్లను చించారని తెలిపారు. ప్రవీణ్ చౌదరికి అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. పరంపర పేరుతో ఒకొక్క పోస్టుకు రూ.5 లక్షల నుంచి రూ.11.50 లక్షలకు అమ్ముకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. మిల్లులో పనిచేసిన పర్మనెంటు కా ర్మికుడు జానకిరామ్ నుంచి ప్రవీణ్‌చౌదరి ఏ అర్హతతో రాజీనామా లెటర్లు తీసుకున్నారని ప్రశ్నించారు. దీనిపై మిల్లు హెచ్‌ఆర్ ఐఆర్ అక్కినేని జయకష్ణ స్పందించాలని డిమాండ్ చేశారు. జయకృష్ణ, ప్రవీణ్ చౌదరి అడ్డగోలుగా పోస్టులు అమ్ముకోవడమే కాకుండా ప్రశ్నించిన కార్మిక సంఘాలపై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. పోస్టుల నియామకం పాదర్శకంగా చేసి ఉంటే లిస్టు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పేపరు మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకుండా అడ్డుకుని మూడేళ్లుగా ప్రవీణ్‌చౌదరి కార్మికుల పొట్టగొట్టారన్నారు. కడియం పేపరు మిల్లుల జరిగిన సుదీర్ఘ పోరాటానికి ప్రవీణ్ చౌదరే వెన్నుపోటు పొడిచారని తెలిపారు. గత వేతనం ఒప్పందం రూ.5500కు జరిగినప్పటికీ కేవలం రూ.2,100కే ఈసారి పరిమితం చేశారని తెలిపారు. కోవిడ్‌లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎంత మందికి ఉద్యోగాలు ఇప్పించావని ప్రవీణ్‌ను ప్రశ్నించారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్

ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ ప్రవీణ్ చౌదరి చేస్తున్న అక్రమాల ఫలితంగా తండ్రి స్టాలిన్ చౌదరి, తాత చిట్టూరు ప్రభాకర్‌చౌదరి పరువు పోతుందన్నారు. వారిరువురూ కార్మికోద్యమంలో కీలకంగా పనిచేసి కార్మికుల హక్కుల కోసం పనిచేశారన్నారు. అటువంటి వారి తనయుడు యాజమాన్యం తొత్తులా వ్యవహరించడం తగదన్నారు. కార్మిక నేతగా ప్రవీణ్ చౌదరి చేసింది ఏమిటో చెప్పాలన్నారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమంటూ సవాల్ విసిరారు. ఐఎన్‌టియుసి నేత దాస్ మాట్లాడుతూ మిల్లులో కార్మిక సంఘాలు యాజమాన్యంతో ప్రతి మూడేళ్లకోసారి అగ్రిమెంట్ చేసుకుని 150 నుంచి 200 వరకూ పోస్టులు భర్తీ అయ్యేవన్నారు. ఆరేళ్లుగా ప్రవీణ్ చౌదరి కారణ ంగానే అగ్రిమెంట్ నిలిచిపోయిందని తెలిపారు. కేవలం 374 మందికి ఉపాధి కల్పించి తన ఘనతగా చెప్పు ఎకోవటం అర్ధరహితం అని అన్నారు. అగ్రిమెంట్లు క్రమం తప్పకుండా జరిగి ఉంటే సుమారు 400 మందికి పోస్టులు వచ్చేవన్నారు. వేతన ఒప్పందంతో కార్మికులు మంచి వేతనాలు పొందేవారని వివరించారు. స్టాఫ్ అండ్ వర్క్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రాజేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రవీణ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. అనంతరం సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు రామారావు, దుర్గ యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కాకి రమణ, శ్రీనివాస్, టిఎన్‌టియుసి నాయకులు రమణ, బోస్, చైతన్య కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, యాదవ్ మాట్లాడారు.

ఫిర్యాదులపై ఆరా తీస్తున్న కలెక్టర్ మాధవీలత

ఆరోగ్యశ్రీలో డబ్బులు వసూలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ కింద ప్రజలకు అందించే సేవలు నిమిత్తం ఎటువంటి రుసుములు వసూలు చేసినా ఉపేక్షించేది లేదని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. అవసరమై అయితే సంబంధిత ఆసుపత్రి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకం అమలుపై జిల్లా స్థాయి క్రమశిక్షణ కమిటీ తొలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల ప్రతినిధులతో ఫిర్యాదుల వారీగా వివరణ తీసకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే వైద్య సేవలు విషయంలో ఎటువంటి నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. నగదు వసూలు చేయడం, వైద్య సేవల్లో లోపాలు, స్కానింగ్ ఫీజ్ వసూలు, రోగిని చేర్చు కోవడానికి తిరస్కరించడం వంటి ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయన్నారు. మొత్తం 202 ఫిర్యాదులు 47 సచివాలయాల పరిధిలో నమోదు చేసినట్లు తెలిపారు. 48 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి 105, రిజిస్ట్రేషన్ సంబంధించి 48, ఇతరాలు 49 ఫిర్యాదులు జిల్లా పరిధిలో వివిధ ఆసుపత్రులపై నమోదయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసిన రోగి ఎం.వెంకటేష్‌తో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. సమగ్ర సమాచారం అందిస్తే ఆయా ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని మాధవీలత తెలిపారు. కొన్ని ఫిర్యాదులకు సంబంధించి పెనాల్టీ విధించారు. ఆరోగ్య మిత్రాలు కూడా స్నేహ పూర్వకంగా మెలగాలన్నారు. ఈ సమావేశంలో సమన్వయ కర్తగా ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ప్రియాంక, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎం.సనత్‌కుమారి హాజరయ్యారు.

జెఇఇ మెయిన్స్‌లో తిరుమల ప్రభంజనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరిలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. కె.వివేక్‌వర్ధన్ 99.99 పర్సంటైల్‌ను సాధించి ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. కెజి.ధనశ్రీ 99.91, ఆర్.అఖిల్ 99.89, ఎల్‌డి.వర్ధన్ 99.89, విఎస్ఎస్.తేజశ్విని 99.89, ఎంసిహెచ్.అపరాజిత్ 99.86, సిహెచ్.సింజని 99.85, సిహెచ్.రాజీవ్‌లోచన్ 99.85, జివిఎస్‌జిఎన్.వర్షిత్ 99.83, పి.సునీత 99.83, ఆర్.శివప్రాజిత్ 99.82 పర్సంటైల్‌ను సాధించారని తెలిపారు. 99.5 పర్సంటైల్ పైన 35 మంది, 99 పర్సంటైల్ పైన 66 మంది, 98.5 పర్సంటైల్ పైన 98 మంది, 98 పర్సంటైల్ పైన 129 మంది, 97 పర్సంటైల్ పైన 188 మంది, 96 పర్సంటైల్ పైన 246 మంది, 95 పర్సంటైల్ పైన 288 మంది, 90 పర్సంటైల్ పైన 478 మంది సాధించారన్నారు. సుమారు 510 మందికిపైగా విద్యార్థులు ఎన్ఐటి, ఐఐఐటిలో సీట్లు సాధించే అవకాశం ఉందన్నారు. అత్యుత్తమ స్కోర్‌లను సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

విజయం సాధించిన విద్యార్థులతో చైర్మన్ తిరుమలరావు తదితరులు

సంక్షేమ పథకాలను అమలు చేయాలి

ప్రజాశక్తి- కొవ్వూరు రూరల్

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను యథావిధిగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందర్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం వల్లేపల్లి నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుందం బాబు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించడం తగదన్నారు. కోర్టులు చీవాట్లు పెట్టినా సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఏప్రిల్ 5, 6 తేదీల్లో చలో ఢిల్లీకి వస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మద్దుకూరి దొరయ్య, ఎం.ఆంజనేయులు, ఎస్‌కె.ఆదామ్, వి.సుబ్బారావు, ఆర్.నాగేశ్వరరావు, జె.రాంబాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుందర్‌బాబు

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - సీతానగరం

మనస్తాపంతో కాటవరం గ్రామానికి చెందిన కాపా పోసియ్య(45) సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సత్యనారాయణ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం రాత్రి గడ్డి మందు తాగాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-నల్లజర్ల

కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని నియోజక వర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. నల్లజర్లలోని స్థానిక ఉన్నమట్ల కాంప్లెక్స్‌లో మంగళవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కార్యకర్తల సంక్షేమం నిమిత్తం క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేస్తుమన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి జన సైనికుడు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్‌పి మండల అధ్యక్షులు పోలినాటి రాజేంద్ర, దేవరపల్లి మండల అధ్యక్షుడు కట్నం గణేష్, నాయకులు పోలిమాటి నాని, యు.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను వాడొద్దు

ప్రజాశక్తి - చాగల్లు

ఊనగట్ల జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ ఆధ్వర్యంలో హైస్కూలు విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం పిఎస్.రామాంజనం అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'

చెప్పేటందుకే నీతులు...

వైద్యపరీక్షలతో ముందుగానే కేన్సర్ గుర్తింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

వైద్య పరీక్షలతో ముందస్తుగానే కేన్సర్‌ను గుర్తించొచ్చని కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. మంగళవారం నగరంలోని జిల్లా ఆసుపత్రిలో ఐఎంఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేన్సర్‌పై సరైన అవగాహన లేకపోవడంతో తొలి దశలో గుర్తించ లేక పోతున్నారన్నారు. కేన్సర్‌ను ముందస్తుగా గుర్తించే అవకాశం నేడు అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో, వివిధ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచితంగా స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా గుర్తిస్తే సరైన సమయంలో చికిత్స పొందే వీలుంటుందన్నారు. పురుషుల్లో ఎక్కువ మంది ప్రోస్టేట్ కేన్సర్, మహిళల్లో ఛాతీ, గర్భాశయ కేన్సర్లకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కేన్సర్ నిర్ధారణ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు టీచింగ్ ఆసుపత్రుల్లోనూ కేన్సర్‌కు చికిత్స అందిస్తారని తెలిపారు. జెసి ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన జీవన విధానం ద్వారా కేన్సర్‌ను ఎదుర్కొనడం సాధ్యమన్నారు. ఎటువంటి సంకోచం లేకుండా తప్పనిసరిగా పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.గురుప్రసాద్, డాక్టర్ పద్మలత, జిఎస్ఎల్ ఆసుపత్రి కేన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వనాథ్, డెల్టా ఆసుపత్రి అంకాలజిస్ట్ డాక్టర్ స్ఫూర్తి, జిల్లా ఆసుపత్రి డిఎంఒ డాక్టర్ ఆనంద్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ మాధవీలత

వాలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

గోపాలపురం : మండలంలో ఏర్పడిన నాలుగు వాలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భీమోలు-1(బిసి-ఎ, మహిళ), గుడ్డిగూడెం-1(బిసి-ఇ, పురుషుడు), సంజీవపురం-1 (బిసి-డి, స్త్రీ), సగ్గొండ-1(బిసి-డి, స్త్రీ) పోస్టులకు ఈనెల 8వ తేదీ నుంచి పదోతేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 14న ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 15న నియామక పత్రాలు అందిస్తామన్నారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు

బిక్కవోలు : మండలంలో ఖాళీగా ఉన్న13 వాలంటీర్ పోస్టులకు ఎంపిడిఒ ఝాన్సీ నోటిఫికేషన్ జారీ చేసారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 8 తేది నుండి 10 తేది వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు స్థానికులై పదోతరగతి పాసై ఉండాలన్నారు. బిక్కవోలులో -1, కొమరిపాలెంలో 8, బలభద్రపురంలో 2, ఊలపల్లిలో 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన

గోకవరం : గోకవరం సూర్య కల్యాణ మండపంలో వైసిపి మండల సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లకు గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు హాజరై మాట్లాడారు. కన్వీనర్లు, గృహ సారథులే పార్టీకి వెన్నెముఖలా ఉంటూ శక్తివంచన లేకుండా కషి చేయాలన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అనంతరం వైసిపి నాయకులు ఒమ్మి రఘురామ్ కన్వీనర్లు, గృహ సారథులు పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

రియాజుద్దీన్ రిసెప్షన్‌కు ప్రముఖుల హాజరు

నిడదవోలు : పట్టణంంట 22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా వక్స్ బోర్డు వైస్ చైర్మన్ షేక్ వజీరుద్దీన్ కుమారుడు షేక్ రియజుద్దీన్ రిసెప్షన్ మంగళవారం ఘనంగా జరిగింది. సూఫీయా బేగంతో రియాజుద్దీన్ వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజనగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ వై.బాలరాజు, గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీనివాస్, పువ్వుల రతీదేవి, బి.పార్వతి, షకీరా బేగం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కడియం : జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తెలిపారు. మండలంలోని వేమగిరిలో మంగళవారం భూ-హక్కు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం రైతులకు ఎంతో మేలు చేకూర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలోని హెడ్ వాటర్ వర్క్సులో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల నిమిత్తం 8వ తేదీ సాయంత్రం నగరంలో కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపేయనున్నట్టు నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో 11, 12, 13, 14, 15, 16, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 34, 35 డివిజన్లలో నీటి సరఫరా ఉండదన్నారు. నగరవాసులు దీన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

గ్రామంలో పందులను అరికట్టాలి

చాగల్లు : పందులను అరికట్టాలని చాగల్లు గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి విద్యాలయం, కొత్తపేట, పాటమ్మ పేటలో పందుల సంచారం ఎక్కువైందన్నారు. పట్టపగలే వీధుల్లో సంచరిస్తున్నా అధికారులు పట్టించుకోవట్లేదని గ్రామస్తులు పి.ఉమా, రామారావు, కుమార్ వాపోయారు జిల్లాలో ఇప్పటికే పందులుక స్వైన్ ఫ్లూ వచ్చి చనిపోతున్నాయని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పందులను గ్రామ శివారుకు తరలించాలని కోరుతున్నారు.

గోపవరంలో చెరువు పరిశీలన

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని గోపవరంలో రజకుల వృత్తి చేసుకునే చెరువును సర్పంచ్ వై.శేఖర్‌బాబు, ఉపాధి హామీ అధికారులు మంగళవారం పరిశీలించారు. చెరువును లోతు చేసే పనుల నిమిత్తం అధికారులు ముందుకు రావడం పట్ల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజకజన సంఘ అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్‌బాబు, కట్లయ్య, ఎపిఒ టి.వెంకట్రావు మాట్లాడారు. చెరువులు లోతులేక వృత్తికి ఇబ్బందులు పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో సగ్గొండ చెరువుకు బోరు, మోటర్ వేసేందుకు ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు లోతు తవ్వించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం నేతలు ఊనగట్ల నాగ పోసికృష్ణ, లింగాల నాగేశ్వరరావు, కడలి సుబ్బయ్య, గోపవరం రజక నేతలు కొంజెర్ల ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి

ప్రజాశక్తి - బిక్కవోలు

సక్రమంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అంగన్‌వాడీలకు సూచించారు. అనపర్తి వైసిపి కార్యాలయంలో రాయవరం, రంగంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నూతనంగా ఎంపికైన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగం చాలా సహనంతో చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సక్రమంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, బిక్కవోలు మండలం కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పెంకె మంగయమ్మ, సర్పంచ్‌లు సత్యంశెట్టి వెంకటరమణ, బుంగ రామారావు, ఉప సర్పంచ్ నల్లమిల్లి వెంకటరెడ్డి, ఎంపిటిసి సభ్యులు బండారు శివ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ సామర్థ్యం పెంపును అడ్డుకుంటాం

ప్రజాశక్తి - బిక్కవోలు

ప్రజల ఆరోగ్యం కోసం, వాతావరణం పరిరక్షణ కోసం గ్రాసిం ఇండస్ట్రీస్ పెంపు సామర్థ్యాన్ని అడ్డుకుటామని అనపర్తి మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం బలభద్రపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామవరంలో ఎఎంసి చైర్మన్ అభినందన సభలో ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రాసిం కంపెనీకి అనుమతులు మంజూరు చేసింది టిడిపి ప్రభుత్వమే అంటూ తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. ఆ ఫ్యాక్టరీకి 2013 మార్చి 22న అప్పటి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం హయాంలో అనుమతులు మంజూరు చేశారన్నారు. అనంతరం టిడిపి హయాంలో మేనేజ్‌మెంట్ మార్పులు జరిగాయి తప్ప అనుమతులు మంజూరు చేయలేదన్నారు. 2020 ఆగస్ట్ 18 నుంచి 2023 మార్చి 22 వరకు కంపెనీ అనుమతులు పెంచింది జగన్ ప్రభుత్వమేనన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఈ నెల 28న ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం బిక్కవోలు తహశీల్దార్ కార్యాలయంలోను బలభద్రపురం, దొంతమూరు, నల్లమిల్లి ,సింగంపల్లి గ్రామాల సచివాలయాల వద్ద బహిరంగంగా నోటీస్ బోర్డులో పెట్టమంటే ఈ రోజు వరకు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఫ్యాక్టరీ సామర్థ్యం పెంపువల్ల రోజుకి 17,145 లీటర్లు నీటిని, భూ గర్భ జలాలు నుంచి రోజుకు 5,570 లీటర్లు నీటిని వినియోగించుకుంటారన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతాయన్నారు. గ్రామస్తులు గ్రాసిం కంపెనీని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం మాత్రం వత్తాసు పలుకుతుందన్నారు. ఈ సమావేశంలో ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరామారెడ్డి, సుబ్బారెడ్డి, త్రిమూర్తులు, పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

ఆటోలకు గుర్తింపు నెంబర్లు

సీతానగరం : సోమవారం సీతానగరం ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ఆటోలకు గుర్తింపు నెంబర్ల స్టిక్కర్లు అంటించారు. మదర్‌థెరిసా ఆటో యూనియన్ అధ్యక్షుడు చిడిపి బంగారయ్య అభ్యర్థన మేరకు ఎస్ఐ శుభ శేఖర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఆటోలను గుర్తించడానికి ఇవి ఉపయోగపడతాయన్నారు. మండలంలో ఉన్న అన్ని ఆటోలకు నెంబర్ల స్టిక్కర్లను అతికిస్తామన్నారు.

అర్హులకు పథకాలు అందేలా కృషి

చాగల్లు : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని ఎంపిపి మట్టా వీరాస్వామి ఎంపిటిసి సభ్యులు, అధికారులకు సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో ఆయా శాఖల ప్రగతిని అధికారులు వివరించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉచిత ట్యాప్ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ బి.రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ ఉపాధ్యక్షులు చెల్లింకుల శ్రీవిజయ, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.పాషా, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొనానరు. అనంతరం ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న కలవలపల్లి పిహెచ్‌సి డాక్టర్ సౌజన్య, పశువైద్య శాఖ అధికారి ముఖేష్, ఎలక్ట్రికల్ ఎఇ త్రిమూర్తులు, నాలుగో సచివాలయం ఇంజినీర్ పి.రవీంద్ర, ఆఫీస్ సబార్డినేట్ పి.వీర్రాజులను సత్కరించారు.

మురమండ విద్యార్థులకు 'మలబార్' చేయూత

కడియం : బంగారు, వజ్రాభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్, డైమండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రాజమహేంద్రవరం శాఖ ద్వారా మండలంలోని మురమండ గ్రామంలో గల పిచ్చుక కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 12 మంది పేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.1.20 లక్షలు అందించారని ప్రిన్సిపల్ టిఎన్‌వి.వెంకటేశ్వరులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మలబార్ గోల్డ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం స్టోర్ హెడ్ ఫెబిన్, మలబార్ గోల్డ్ గ్రూప్ మేనేజ్‌మెంట్ సభ్యులు, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవస్థానం బోర్డు సభ్యులకు ఎంపీ అభినందన

రాజమహేంద్రవరం : రాష్ట్ర దేవదాయ శాఖ పర్యవేక్షణలో గల ప్రముఖ దఢవాలయాలైన ద్వారకాతిరుమల, అన్నవరం దేవస్థాన పాలకమండలిలో సభ్యులుగా రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ముగ్గుర్ని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ద్వారకాతిరుమల ట్రస్టు బోర్డుకు గుర్రం సూర్యావతి, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆచంట అనసూయ నియమితులయ్యారు. అలాగే అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా కడియాల లక్ష్మణరావు నియమితులయ్యారు. వీరికి ఎంపీ మార్గాని భరత్‌రామ్ అభినందనలు తెలియజేశారు.

నేరాలు ఘోరాలు

మానసిక వికలాంగురాలిపై అత్యాచారం

పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని తల్లి ఆవేదన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెంలో మానసిక వికలాంగురాలిపై లక్ష్మిరెడ్డి అప్పన్న అనే వ్యక్తి గత కొన్ని నెలలుగా అత్యాచారానికి పాల్పడగా ఆమె గర్భవతి కావడంతో మోహం చాటేస్తున్న విషయంపై బాధితురాలు సామర్లకోట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేసి 10 రోజులు గడిచినా పట్టించు కోవడం లేదని బాధితురాలు తల్లి మీడియా వద్ద వాపోయింది. సామర్లకోట మండలం వెట్లపాలెం గ్రామానికి చెందిన మానసిక వికలాంగు రాలు తన తల్లితో అద్దె ఇంట్లో నివాసముంటుంది. వారి పక్క పోర్షన్‌లో లక్ష్మిరెడ్డి అప్పన్న అనే వ్యక్తి నివాసముంటున్నాడు. కాయా కష్టం చేసుకుని ఇద్దరు పిల్లలను పెంచుకుంటున్న తల్లి ఇంట్లో లేని సమయంలో చూసి 35 ఏళ్ల వయసులు దుర్మార్గుడు లైంగిక దాడికి పాల్పడుతూ వచ్చాడని తల్లి ఆరోపించింది. కాగా దుర్గ ప్రస్తుతం ఐదవ నెల గర్భంతో ఉన్నట్లు చెబుతూ బాధితురాలికి న్యాయం చేసి పక్క సామర్లకోట పోలీస్ స్టేషన్ తల్లి ఫిర్యాదు చేసింది. అయితే ఫిర్యాదు చేసి 10 రోజులైనప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని ఆమె ఆరోపించింది. ఇదిలా ఉండగా తాము పోలీసులకు ఫిర్యాదు విషయం తెలిసి అప్పన్న తమ ఇంటికి వచ్చి 10వేల రూపాయలు ఇచ్చి గర్భం తీయించాలని కాళ్ళ పట్టుకున్నాడని బాధితురాలి తల్లి చెప్పింది. అయితే అతను ఇస్తే డబ్బులు తమకు వద్దని న్యాయం కావాలని వారు డిమాండ్ చేశారు.

కేసు నమోదు చేశాం : డి.ఎస్.పి మురళీమోహన్

మానసిక వికలాంగురాలిపై జరిగిన లైంగిక దాడిపై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని పెద్దాపురం ఇన్‌ఛార్జి డిఎస్‌పి ఎస్ మురళీ మోహన్ స్పష్టం చేశారు. ఇప్పటికే కేసు నమోదు చేసి అప్పన్నను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక టీమును ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

దళే చిట్టిబాబు

నక్క అశ్విని

అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా అశ్విని, చిట్టిబాబు

ప్రజాశక్తి - ఏలేశ్వరం, రౌతులపూడి

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ నూతన సభ్యుల నియామకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రత్తిపాడు మండలం పెద్దశంకర్ల పూడికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు దళే వీర వెంకట సత్య నారాయణ (చిట్టిబాబు). శంఖవరం మాజీ సర్పంచ్ నక్క అశ్విని సభ్యులుగా ఎంపికయ్యారు. తమకు పదవులు రావడానికి కృషి చేసిన ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ పర్వత ప్రసాద్, సిఎం జగన్మోహన్ రెడ్డి, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐ.వి.రోహిత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వీరికి వైసిపి నాయకులు అభినందనలు తెలియజేశారు.

రూ.14.31 కోట్లతో గ్రంథాలయ సంస్థ బడ్జెట్

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2023-24 సంవత్సరానికి గాను రూ. 14.31 కోట్లతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలకు సంస్థ సభ్యులు ఆమోదం తెలిపారు. మంగళవారం కాకినాడలోని జిల్లా గ్రంథాలయం సమావేశ మందిరంలో తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దూలం పద్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. 2022-23 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలు, 2023-24 సంవత్సరానికి సంబంధించి సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనలను పౌర గ్రంథ లయ శాఖ డైరెక్టర్‌కు పంపుతారు. సర్వసభ్య సమావేశం సందర్భంగా చైర్ పర్సన్ పద్మ మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల ఆధునికీకరణ పనులు చేపట్టేందుకు వీలుగా బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చామన్నారు. ఆధునిక విజువల్ సామగ్రి కొనుగోలుతో పాటు పుస్తకాల డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థుల్లో పుస్తక పఠనంపై అభిరుచిని పెంచేలా కొత్త పుస్తకాలు కొనుగోలు చేయ నున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను డిజిట లైజేషన్ చేసి ప్రతి గ్రంథాలయంలోనూ కొత్తగా కంప్యూటర్లు సమకూ ర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోటీ పరీక్షల కోసం సిద్ధమవు తున్న అభ్యర్థుల కోసం కొత్త పుస్తకాలు కొనుగోలు చేయనున్నట్లు పద్మ వెల్లడించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎస్ఎస్‌వి ప్రసాద్, వయోజన విద్య, జిల్లా పంచాయతీ కార్యాలయం, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారుడు సింహాద్రిని సత్కరిస్తున్న ఎంఎల్ పర్వత

క్రీడాకారులకు బంగారు భవిష్యత్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

విద్యతో పాటు క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు పొందిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఇటీవల జగ్గయ్యపేటలో జరిగిన స్కూల్ గేమ్స్ ఇంటర్ స్టేట్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 96 కిలోల విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి బంగారుపతకం పొందిన ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి వేగి మణి కాశి సింహాద్రిని ఎంఎల్‌ఎ ఘనంగా సన్మానించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు, ఇతర రాయితీలు కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అలమండ సత్యవతి, వైసిపి నాయకులు అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు సుంకర రాంబాబు, విద్య కమిటీ చైర్మన్ పైల శ్రీను, ఎంఇఒబి అబ్బాయి, హెచ్‌ఎం తులసీదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.2.4 కోట్లతో పాఠశాల అభివృద్ధి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు కోట్ల నాలుగు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న 17 తరగతి గదుల నిర్మాణాలకు ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్పర్సన్ అలమండ సత్యవతి, వార్డు కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, ఎండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, బలరాం, ఎంఈఓ బి అబ్బాయి, హెచ్‌ఎం ఎ.తులసీరామ్ ఉన్నారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

- రూ.26.05 లక్షల రికవరీ

ప్రజాశక్తి - ధవళేశ్వరం

సంచలనం సృష్టించిన రూ.30లక్షల చోరీ కేసును పోలీసు చాకచక్యంగా చేధించారు. నిందితుల నుంచి రూ.26.05లక్షలను రికవరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ ఏడాది జనవరి 13న బిక్కవోలుకు చెందిన అంబటి సత్యశ్రీనివాసరెడ్డి బ్యాంకు నుంచి రూ.30లక్షలు డ్రా చేసి బైకుపై బయలుదేరాడు. ధవళేశ్వరం హైస్కూల్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి అతన్ని అడ్డగించారు. తాము ఐడి పార్టీ పోలీసులమని చెప్పి బ్యాగ్‌ను చెక్ చేశారు. బ్యాగులో డబ్బుపై ఆరా తీశారు. తమ యజమానిది అని చెప్పినా వినిపించుకోలేదు. యజమానికి ఫోన్ చేస్తుండగా అతని మొబైల్‌ను బలవంతంగా లాక్కుని స్టేషన్‌కు పదా అక్కడ సిఐ మాట్లాడతారు అంటూ బెదిరించారు. ఒక వ్యక్తి అతని బైకుపై ఎక్కి మరొకరు ఆ బైకును ఫాలో అయ్యారు. వేమగిరి వైపు నుంచి అతన్ని బొమ్మూరు సిఐడి కార్యాలయం వైపు తీసుకెళ్లారు. అక్కడికి వచ్చేసరికి సిఐ లేరు రాజానగరం దగ్గర ఉన్నారు, అక్కడకు వెళ్దామని తీసుకెళ్లారు. రాజానగరం వచ్చేసరికి సిఐ గెస్ట్ హౌస్‌లో ఉన్నారంటూ తీసుకెళ్లారు. మురారి వద్దకు వచ్చేసరికి సత్యశ్రీనివాసరెడ్డి బండిని పక్కగా నిలిపేశాడు. దీంతో వారు అతన్ని చెంపపై కొట్టి బైకును రోడ్డు పక్కగా ఆపించారు. అతన్ని వారిబైకుపై ఎక్కించుకుని మురారి శివారు పోలవరం కాలువ గట్టుమీదుగా లోపలకు తీసుకెళ్లారు. అక్కడ కాష్ బ్యాగ్‌ను లాక్కొని అతనిని తుప్పల్లోకి తోసి బైకుపై పరారయ్యారు. ఈ ఘటనపై గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి అనంతరం కేసును ధవళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు సిఐ కె.మంగాదేవి కేసు నమోదు చేశారు. ఎస్‌పి ఆదేశాల మేరకు క్రైం అడిషనల్ ఎస్‌పి జి.వెంకటేశ్వరరావు, సౌత్‌జోన్ డిఎస్‌పి ఎం.శ్రీలత, క్రైం డిఎస్‌పి ఎంజెవి.భాస్కర్‌రావు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టారు. కేసులో పంగిడికి చెందిన దొంగ శ్రీను, పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి రామన్నపేటకు చెందిన దేనబోయిన సతీష్‌కుమార్‌ను నిందితులుగా గుర్తించారు. సోమవారం వారిని పంగిడి, రామన్నపేటల్లో అరెస్టు చేశారు. శ్రీను నుంచి రూ.12 లక్షలు, సతీష్‌కుమార్ నుంచి రూ.14,05,300 మొత్తంగా రూ.26,05,300 నగదు, ఒక బైకు, మూడు సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. కేసును చేధించిన సిఐ కె.మంగాదేవి, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎం.కృపానందం, పి.వి. త్రినాథ్, ఎస్ఐ ఎండిఎన్.షరీఫ్, బిఎన్.దుర్గప్రసాద్, ఆదినారాయణ, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని వివిధ వార్డులలో నిర్మా ణంలో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ అన్నారు. స్థానిక సుధా కాలనీలో రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలిం చారు. ఆయనతో మున్సి పల్ అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ జీవ ప్రసాద్, కౌన్సిలర్ కొట్టి పవన్ కిషోర్, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ ఉన్నారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 374/2022
ఇన్
ఒ.ఎస్. నెం. 102/2021

బిట్వీన్:
యడ్లపల్లి లక్ష్మీ రేఖ -పిటీషనరు/ వాది
అండ్
1. పంపన రామకృష్ణ (died) అండ్ వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు: **R2 to R4:**
R-2: పంపన కృష్ణవేణి, భర్త: రామకృష్ణ (died), డోర్ నెం. 4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
R-3: పంపన కార్తిక్, తండ్రి: రామకృష్ణ (died), డోర్ నెం. 4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
R-4: పంపన తేజ ఫణిశ్రీ, తండ్రి: రామకృష్ణ (died), డోర్ నెం. 4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు గ్రంధములో/ దావాలో 1వ ప్రతివాది పంపన రామకృష్ణ గారు మరణించినందున వారి ముఖ్య వారసులైన మిమ్మలిని ప్రతివాదులుగా చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటిషన్‌నందు నోటీసులను మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా Evade చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం Substitute Service ద్వారా అమలు జరుపుటకు గాను **డి. 28-02-2023**న వాయిదా వేసినారు. కావున మీరు సదరు **వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిఎడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బి.వి.ఎస్.ఆర్.కె.మనోహర్
తోట జగదీష్‌కుమార్
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం సెల్: 9441054463
08-02-2023 8096026627

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

ఉప్పాడ సినిమా థియేటర్ వెనక వీధి కాలనీలో మంగళవారం తెల్లవారు జామున ఓ ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమైనట్టు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో సిద్ధాంతపు లోవరాజు, సిద్ధాంతపు మేరీ నిద్రిస్తున్న సమయంలో మంటలు వ్యాపించడంతో గమనించి బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకు ఉన్నట్లు బాధితులు తెలిపారు. ఇంట్లో ఉన్న మంచం, టీవీ, బట్టలు వంట సామగ్రి, ఇతర సామగ్రి ప్రమాదంలో కాలి బూడిద అయ్యాయని బాధితులు తెలిపారు. అగ్ని ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని అనుకుంటున్నారు. ఉప్పాడ సర్పంచ్ ఉమ్మిడి మేరీ జాన్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి సహాయం అందిస్తామన్నారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం జగ్గయ్య చెరువు కమిటీ ఆధ్వ ర్యంలో మంగళవారం బల్లల పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కోనేటి రాజు మాట్లాడుతూ రజకులకు తమ వృత్తిని చేసుకునేందుకు ఖాళీ స్థలాన్ని సర్వే చేసి పట్టా ఇవ్వాల న్నారు. రజక వత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న 50 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ అందించాలని, వృత్తిదారులకు రజక వృత్తి రక్షణ చట్టం చేయాలని, ఉచిత కరెంటు ఇవ్వాలని, రజకులకు ఫెడరేషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో చంటిబాబు, రమణ, వెంకటేశ్వరరావు, వీరబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

మా క్లయింటు **గేదెల బాలభాస్కర సుదర్శనరావు గారి భార్య గేదెల భారతి,** డోర్ నెం. 46-19-13/1, దానవాయిపేట, రాజమండ్రి కాపురస్తులు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా-

మా క్లయింటుకు మరియు గేదెల మహాలక్ష్మి గార్లకు, దానవాయిపేట, రాజమండ్రిలో డోర్ నెం. 46-19-13/1 ఆస్తి కలదు. మా క్లయింటుకు సదరాస్తి గేదెల వెంకటస్వామి వగైరాల వారి ద్వారా ది. 08-09-2000 రిజిష్టరు దానపట్టా **దస్తావేజు నెం. 4399/2000** మరియు ది. 08-09-2000 రిజిష్టరు దానపట్టా **దస్తావేజు నెం. 4401/2000** రీత్యా దఖలుపడినవి మరియు సురవరపు రామారావు, ప్రొప్రయిటర్, శ్రీసాయినాథ్ కనస్ట్రక్షన్ ద్వారా దఖలు పడిన రిజిష్టరు కనస్ట్రక్షన్ అగ్రిమెంటు తేది. 08-09-2000 **రిజిస్ట్రేషన్ నెం. 4402/2000** గల ఒరిజినల్ దస్తావేజు సదరు ఆస్తికి సంబంధించిన మూడు ఒరిజినల్ దస్తావేజులు మా క్లయింటు ది. 30-01-2023వ తేదీన ఆమె ఇంటి నుండి రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళుచుండగ శ్యామలా థియేటర్ పరిసర ప్రాంతములో పోయినవి, ఎంత వెతికినను దొరికి యుండలేదు. కావున పైన తెలిపిన మూడు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల మా క్లయింటుకు గాని, ఈదిగువ చిరునామా వారికి గాని అందజేయగలరని కోరడమైనది.

చల్లా దుర్గాప్రసాదరావు (నోటరీ)
చల్లా చంద్రశేఖర్
చల్లా ఎన్.వి.భారతి, అడ్వకేట్స్
36-28-12, ఇన్నీసుపేట, సాయిబాబా గుడి వద్ద,
రాజమండ్రి రాజమండ్రి-533101
తేది:06-02-2023 సెల్: 9966674555

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 373/2022
ఇన్
ఒ.ఎస్. నెం. 99/2021

బిట్వీన్:
యార్లగడ్డ పాపారావు -పిటీషనరు/ వాది
అండ్
1. పంపన రామకృష్ణ (died) అండ్ వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు: **R2 to R4:**
R-2: పంపన కృష్ణవేణి, భర్త: రామకృష్ణ (died), డోర్ నెం. 4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
R-3: పంపన కార్తిక్, తండ్రి: రామకృష్ణ (died), డోర్ నెం. 4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
R-4: పంపన తేజ ఫణిశ్రీ, తండ్రి: రామకృష్ణ (died), డోర్ నెం. 4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు గ్రంధములో/ దావాలో 1వ ప్రతివాది పంపన రామకృష్ణ గారు మరణించినందున వారి ముఖ్య వారసులైన మిమ్మలిని ప్రతివాదులుగా చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటిషన్‌నందు నోటీసులను మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా Evade చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం Substitute Service ద్వారా అమలు జరుపుటకు గాను **ది. 28-02-2023**న వాయిదా వేసినారు. కావున మీరు సదరు **వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిఎడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బి.వి.ఎస్.ఆర్.కె.మనోహర్
తోట జగదీష్‌కుమార్
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం సెల్: 9441054463
08-02-2023 8096026627

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం పట్టణ కాపురస్తులు **శ్రీ దేవర వెంకట్రావు గారి కుమారుడు శ్రీనివాస్ దుర్గా మహేశ్వరరాజ్** అయిన నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా బ్యాంకునందు హౌసింగ్ లోన్ కొరకు ధరఖాస్తు చేసియున్నారు. నేను ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్ నగరం, తిరుమలగిరి, కూకట్‌పల్లి, జె.ఎన్.టి.యు. ఎదురుగా, జలవిహార్, ప్లాట్ నెం. 341రు కాపురస్తులు (లేటు) ముప్పిడి సత్యనారాయణ గారి భార్య (1) ముప్పిడి లక్ష్మీపార్వతి, (2) ముప్పిడి ప్రవీణ్, (3) ముప్పిడి పార్థసారథి, ముప్పిడి సత్యనారాయణ గారి కుమార్తెలు (4) రాయచూర్ నీలకుంతల, (5) రాయచూర్ కమల, (6) మండా ఉమాదేవి వార్ల వద్ద నుండి **దస్తావేజు నెం. 2925/2022 మరియు 2926/2022**గా కొనుగోలు చేసియున్నాను. సదరు దస్తావేజు ప్రకారం సదరాస్తిని ది. 14-2-1947వ సం॥రం తేదీన ముప్పిడి వెంకయ్యమ్మగారు వ్రాయించి యిచ్చిన సెటిల్మెంటు దస్తావేజు వ్రాయించి శ్రీ పిఠాపురం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో **దస్తావేజు నెం. 179/1947**గా రిజిస్ట్రీ కాబడి ముప్పిడి వెంకట రమణమూర్తిగారి పేర దఖలుపడినదని, సదరాస్తిని సదరు ముప్పిడి వెంకటరమణమూర్తి తండ్రి: వీరాస్వామి గారు జీవితకాలంలో సర్వహక్కులతో అనుభవించుచూ ది. 01-12-2008వ తేదీన యింటస్టేట్‌గా కాలం చేసినారని, శ్రీ వెంకటరమణమూర్తి గారి భార్య వారి కంటే ముందే అనగా ది.02-12-2002 తేదీన మరణించినదని మరియు ముప్పిడి వెంకట రమణమూర్తిగారి ప్రథమ కుమారుడు. సత్యనారాయణగారు ది. 27-10-2008వ తేదీన మరణించినారని సదరు చనిపోయిన ముప్పిడి వెంకటరమణమూర్తి గారు మరియు ముప్పిడి కృష్ణకుమారి గార్లు మరియు ముప్పిడి సత్యనారాయణమూర్తి గార్లు పై వారులు తప్ప ఇతరులెవ్వరూ ముఖ్య వారసులు లేరని చెప్పి రిజిస్ట్రీ చేయించియున్నారు. కాబట్టి సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవరికి అయినా క్లయిమ్ము ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో వారు అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో సదరాస్తి నిష్పిచ్ ఆస్తి అని భావించి పై వారులు చనిపోయిన ముప్పిడి వెంకటరమణమూర్తిగారు మరియు సత్యనారాయణ మూర్తి గార్లకు ముఖ్య వారసులుగా ధృవీకరించి ఋణం పొందుటకు ఎవ్వరికి ఎట్టి అభ్యంతరములు లేదని భావించుచున్నాను.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం పట్టణం, కొండప్పునూతి వీధి, సర్వే నెం. 250/1, వార్డు నెం.5, బ్లాకు నెం.3, డోర్. నెం. 5-3-73రు, పాత అసెస్మెంట్ నెం. 4137రు, కొత్త అసెస్మెంట్ నెం. 1063005935రు గల యింటిని పడగొట్టివేయగా నేలమట్టం చేసివేయగా మిగిలిన స్థలములో ఉత్తరం వైపు చ॥గ॥ 221. 83లు - 185.479 చ॥మీ॥లు గల ఖాళీ నివేశన స్థలమునకు ప్రస్తుత హద్దులు, కొలతలు.
తూర్పు: పైడా గొల్లబాబు గారి ఇల్లు, **దక్షిణం:** ఈ రోజున వేరొక దస్తావేజు రీత్యా మీకు విక్రయించిన స్థలం కొంతమేర ఈ ఆస్తిలోనికి వచ్చే దారిమార్గం కొంతమేర. **పడమర:** చక్కా శ్రీరామ్ తండ్రి: చలపతిరావు గారి ఇల్లు. **ఉత్తరం:** కోట (కోట కందకం). సదరు హద్దుల మధ్య చ॥గ॥ 221.83లు - 185.479 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలము.

తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం పట్టణం, కొండప్పునూతి వీధి, సర్వే నెం. 250/1, వార్డు నెం.5, బ్లాకు నెం.3, డోర్. నెం. 5-3-73రు, పాత అసెస్మెంట్ నెం. 4137రు, కొత్త అసెస్మెంట్ నెం.1063005935రు గల యింటిని పడగొట్టివేయగా నేలమట్టం చేసివేయగా మిగిలిన స్థలములో ఉత్తరం వైపు చ॥గ॥ 186.74లు 156.139 చ॥మీ॥లు గల ఖాళీ నివేశన స్థలమునకు ప్రస్తుత హద్దులు, కొలతలు.

1వ ప్రతి: చ॥గ॥ 57. 90లు - 48.412 చ॥మీ॥లు
తూర్పు: పైడా గొల్లబాబు గారి ఇల్లు.
దక్షిణం: మున్సిపల్ రోడ్డు (కొండప్ప నూతి వీధి)
పడమర: చక్కా శ్రీరామ్ తండ్రి: చలపతిరావు గారి ఇల్లు
ఉత్తరం: యిందలి 2వ ప్రతి.

2వ ప్రతి: చ॥గ॥ 128.84లు - 107.727 చ॥మీ॥
తూర్పు: పైడా గొల్లబాబు గారి ఇల్లు. **దక్షిణం:** యిందలి 1వ ప్రతి కొంతమేర, చక్కా శ్రీరామ్ గారి తాలూకు యిల్లు కొంతమేర. **పడమర:** చక్కా శ్రీరామ్ తండ్రి: చలపతిరావు గారి ఇల్లు. **ఉత్తరం:** యీ రోజున వేరొక దస్తావేజు రీత్యా మీకు విక్రయించిన స్థలం.

3వ ప్రతి: - డిటో - పట్టణం, కొండప్పనీతి వీధి, డోర్. నెం. 5-3-74ఎ రు గల చ॥గ॥ 48.33 - 40.413 చ॥మీ॥లు గల నివేశన స్థలము యిందలి ఫస్ట్ ఫ్లోర్ యింటికి హద్దులు, కొలతలు (చ॥అ॥ 435లు - 40.413 చ॥మీ॥ పెంకు).
తూర్పు: డోర్. నెం. 5-3-73రు కలిగిన టెర్రస్ ఇల్లు. **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు (కొండప్ప వీధి గుండా వెళ్లు ఓపెన్ టు స్కై) **పడమర:** చక్కా శ్రీరామ్ తండ్రి: చలపతిరావు గారి ఇల్లు. **ఉత్తరం:** చక్కా శ్రీరామ్ తండ్రి: చలపతిరావు గారి ఇల్లు.

దేవర శ్రీనివాస్ దుర్గా మహేశ్వరరాజ్
తండ్రి: వెంకట్రావు
డో.నెం. 5-3-73, పిఠాపురం
సెల్: 94408 60625

అనాథలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

అనాథలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కామనగరువు లో ఉన్న ఆర్‌సిఎం వయోవృద్ధుల అనాథా శ్రమానికి స్థానిక సర్పంచ్ నక్క అరుణకుమారి దంపతులు సమకూర్చిన కిరణా వస్తువులను మొట్ట మొదటిసారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్ నక్కా అరుణ్ కుమారి తమ గౌరవ వేతనం రూ.3వేలతో మరో రూ.3వేలు అదనంగా సమకూర్చి కిరాణా వస్తువులు అందించడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసాద్, తహశీల్దార్ శ్రీపల్లవి, కార్యదర్శి రాజేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'యాప్' అటెండెన్స్‌పై విఆర్‌ఎల వినతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రభుత్వం ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా అటెండెన్స్ పంపించాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో విఆర్‌ఎల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కొమరం సూర్యారావుకు వినతి పత్రం అందజేశారు. విఆర్‌ఎల సంఘం జిల్లా కార్యదర్శి పలివెల సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ యాప్ అటెండెన్స్ పై రాష్ట్ర విఆర్‌ఎల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తూ సిసిఎల్‌ఏ కార్యాలయంలో రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చల్లో ఉన్నట్లు తెలిపారు. **ఆలమూరు** ప్రభుత్వం ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా అటెండెన్స్ పంపించాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో మండలంలో విఆర్‌ఎల సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో అధికారి రామయమ్మకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శివరామారావు, యేసు తదితరులు పాల్గొన్నారు.

బీరువా అందజేసిన పూర్వవిద్యార్థులు

హైస్కూల్‌కు బీరువా బహూకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

మగటపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 2010 నుంచి 2011 టెన్త్ బ్యాచ్ చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం బీరువాను బహూ కరించారు. వారిని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి -మండపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి, క్విజ్ విజేత ఉద్దండి గుణను ప్రిన్సిపల్ పికెవి. శ్రీనివాసరావు మం గళవారం అభినందించారు. రాష్ట్రస్థాయిలో సూరం పాలెం ఆదిత్య కాలేజీలో జరిగిన పోటీల్లో గుణ మొదటి స్థానం సాధించాడు.

In The Court Of The IVth Additional Distirct Judge :: Kakinada
I.A.No.170/2022, I.A.No.698/2022
I.A.No.697/2022, A.S.No.149/2015

Between:
1) Chodisetti Sreenivasa Rao
2) Chodisetti Laxminarayana
...Appellants (Defendants 1&2 in Lower Court)
AND
1) Vasamsetti Somasundeswara Rao and Others
...Respondents (3rd Defendant in Lower Court)

TO:
R-4: Vasamsetti Satyanarayana, S/o. (Late) Satyam, Cultivation, Ex. V.R.O., Neelapalli.
R-8: Vasamsetti Satya Maheswar, S/o. (Late) Eswara Rao, Business, R/o. Korangi, Tallarevu Mandal.

పై నెంబరు పిటీషన్లులో అనగా ఐ.ఎ.నెం. 170/2022, ఐ.ఎ.నెం. 698/2022, ఐ.ఎ.నెం. 697/2022 లలో 4వ మరియు 8వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.13-02-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషన్లు మీకు పరోక్షమున తీర్మానించబడును.

K.V.S.V.LAKSHMAJI RAO (VENU)
Advocate, Kakinada.
Cell: 98662 11196

పాస్‌పోర్టు పోయినది

నా క్లయింట్, కృష్ణా జిల్లా, విజయవాడ అర్బన్, వెంకటేశ్వరపురం, పడమట, న్యూ పోస్టల్ కాలనీ, 4వ రోడ్డు, తూర్పువీధి-1, డో.నెం. 57-10-3రు కాపురస్తులు **మరిడి రమేష్‌బాబు (లేటు) గారి కుమారుడు సంతోష్ కృష్ణ ఉజ్వల్ గారు** ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ది. 05-01-2023న తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్, ఎ.వి.ఎ.రోడ్డు, శీలానగర్, అద్దేపల్లి కాలనీ, డో.నెం. 54-7-17/22రు నందు గల నా క్లయింట్ తల్లి గారి ఇంటి నుండి నా క్లయింట్ ఉదయం గం॥ 11.00ల సమయంలో అతడి యొక్క పాత పాస్‌పోర్టు నెం. **A-6912153** రు. **ది. 16-12-1998**న ఇష్యూ కాబడిన ఒరిజినల్ పాత పాస్‌పోర్టును జిరాక్స్ తీయించుట కొరకు బయలుదేరి ఎ.వి.ఎ.రోడ్డు నందు గల జిరాక్స్ షాపు వద్దకు వచ్చి చూడగా సదరు పాత ఒరిజినల్ పాస్‌పోర్టు కనబడలేదు. మార్గమధ్యలో పడిపోయినదేమోనని వచ్చిన దారిన విచారించినా వివరము తెలియరాలేదు. కావున సదరు పాస్‌పోర్టు ఎవరికైననూ దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు తెలియపర్చవలసినదిగా ఈ పేపరు ప్రకటన ద్వారా కోరుచున్నాము.

కె.మహేష్, అడ్వకేట్
డో.నెం.46-13-35/ఎ, దానవాయిపేట
రాజమండ్రి, సెల్: 9848285810

In The Court Of The IVth Additional District Judge :: Kakinada
O.S.No. 111/2015

Between:
Palacharla Venkayamma...***Plaintiff***
AND
Kakara Bapiraju and Others
...Defendants

TO:
D-8: Undavalli Veerayamma, W/o. Late Satyanarayana, Hindu, Aged 65 Years, House Wife, Lecturers Colony, D.No. 19-1-359, Peddapuram, E.G.Dist.
D-9: Rimmalapudi Ramanayamma, W/o. Rama Murthy, House Wife, D.No. 69-17-21, SBI Officers Colony, Rajendra Nagar, Kakinada.
D-10: Putta Veera Raghava, W/o. Venkayya Chowdhary, Hindu, Aged 57 Years, House Wife, D.No. 69-17-21, SBI Officers Colony, Rajendra Nagar, Kakinada.
D-16: Palakurthi Saroja, W/o. Dora Padmanabham, Hindu, aged 56 Years, D.No. 54-15-3/13, Navadeep Apartments, Behind SBI, Seethammadhara, PNT Colony, Visakhapatnam Urban, Visakhapatnam District, Pin-5330013
D-18: Kakara Mangayamma alias Ammaji, W/o. (Late) Apparao, Hindu, aged 78 Years, D.No. 4-14B/1, Nayakampalli, Gandepalli Mandal, East Godavari District.

పై నెంబరు దావాలో D8, D9, D10, D16 & D18 ప్రతివాదులు అయిన మీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.16-2-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడును.

B.RADHAKRISHNA
A.ANIL KUMAR RAJA
Advocates, Kakinada.
Cell: 94403 23951

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, యాగంటి వారి వీధికి చెందిన అనపర్తి రంగారావు కుమారుడు సత్యనారాయణ అను నాకు స్వంత ఇంటి స్థలము కలదు. ఈ ఆస్తికి సంబంధించి కొవ్వూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో నెం. 2725/95తో రిజిస్టర్ చేయబడిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు ది. 30-01-2023వ తేదీన జిరాక్స్ నిమిత్తం నా ఇంటి వద్ద నుండి మోటార్ సైకిల్ పై మెయిన్ బజార్‌కు వెళ్ళు చుండగా మార్గమధ్యలో పడిపోయింది. దొరికిన వారు క్రింద తెలియ పరచిన అడ్రస్‌కు సమాచారం తెలుపగలరు.

అనపర్తి సత్యనారాయణ
తండ్రి: రంగారావు, డో.నెం.3/11 /21,
యాగంటి వారి వీధి, 22వ వార్డు, కొవ్వూరు.
మొబైల్ : 94949 45047

NOTICE

Under the instruction of my client i.e. Poonawalla Housing Finance Limited (Formerly known as Magma Housing Finance Limited), Reg. Office at Development House, 24 Part Street, Kokota-700016 And Corporate office at 602. 6th Floor, Zero One IT Park, Sr. No.79/1, Ghorapadi, Mundhwa Road Pune 411036 And Branch at Rajahmundry, I hereby issue the following notice to the Public in General.

One Katta Vijaya Lakshmi, W/o. Katta Venkateswara Rao of Nidadavole Town, Nidadavole Mandal, East Godavari District, approached my client for loan on his property covered under the Sale deed dated 24.08.2020

The registered sale deed got executed by:

1) Pattapagalu Ramesh (General Power of Attorney with Sale Agreement Holder on behalf of No.2) 2.Korukonda Satyavathi in favor of Katta Vijaya Lakshmi and the document was registered before the SRO Nidadavole Document No.4003/2020, dated 24.08.2020 and the loan applicant has lost the Original documents No.1 No.1459/2014, dated 28.03.2014 and 2.Document No.6924/2012, dated 15.11.2012 and Police has issued the Certificate got issued by the Government of Andhra Pradesh Police Department vide M LD 12300284186 by mentioning that the property Original Documents No.6924/2012 and Document No.1459/2014 has not traced out.

2) My client verified the documents and is willing to sanction loan to Katta Vijaya Lakshmi, W/o. Katta Venkateswara Rao of Nidadavole Village, Nidadavole Mandal on his property covered by the above settlement deed.

3) If anybody got any attachments, injunctions or objections for sanction of loan on the property covered above sale deed to Katta Vijaya Lakshmi they may raise their objections within seven days from the date of issue of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction of loan.

4) Schedule Property is West Godavari District, within the limits of Nidadavole Sub-Registrar Office, Nidadavole Mandal, Nidadavole Municipal Area, Nidadavole Town R.S.No.843/1, near Door No.2-25-26, Plot No.39 an extent of 203 Square yards in it North side 101 1/2 Square Yards vacant site boundaries:

East: 16-6 Ft. Site belongs to Plot No.34. ***South:*** 55-4 Ft. Site belongs to Gollavilli Lakshmi Devi. ***West:*** 16-6 Ft. 18 Feet Width Road. ***North:*** 55-4 Ft. Site belongs to Uppuluri Srinivas.

With in the above boundaries an extent of 101 1/2 Square Yards or 84-854 Square Meters site and with all usual easement rights.

KARTHA JAGADEESH KUMAR
ADVOCATE, #12-3-32/1A,
Beside Street of Narayana School,
Aryapuram, Rajamahendravaram-533 104

స్థిరాస్థి బహిరంగము వేలము ప్రకటన

In The Court Of The Addl. Junior Civil Judge : Peddapuram
E.P.No. 43/2021
in O.S.No. 72/2021

Between:
Venna Vijaya Chakravarthi
...D.Hr. /Plaintiff
AND
1) Karri Sarojini Devi and Others
...J.Dr's /Defendants

పై నెంబరు అమలు గ్రంథములో, వారంటు బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ చూపిన స్థిరాస్థులను పైన తెలిపిన శ్రీ కోర్టు వారు, పైన తెలిపిన శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు, పై శ్రీ కోర్టు వారి ప్రాంగణంలో, కోర్టు వారి షరతుల ప్రకారం **ది.15-02-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు బహిరంగముగా వేలము వేయుదురు.** కావలసిన వారు కోర్టు వారి వద్దకు వచ్చి వేలము పాటలోపాల్గొని, పాడుకొని, క్రియము పొందవచ్చును. వివరములు కోర్టు వారి ఆఫీసులో లభించును. పాటలో హెచ్చుపాటదారు, పాట సొమ్ము చెల్లించిన పిదప, గడువు లోగా వేలము సర్టిఫికెట్ తీసుకొని, గడువులోగా ఆస్థి అప్పగింత పొందవలెను. క్లైము పిటీషనులు ఏదైననూ దాఖలయినచో, విచారణ అనంతరము సదరు పిటీషను పై తీర్పుననుసరించి మరలా వేలపు చర్యలుకు గాని, లేదా వేలము సర్టిఫికెట్లు హెచ్చు పాటదారులకు జారీ చేయుటకు గాని ఉత్తర్వులు జారీ కాగలవు. వేలమును కొనసాగించుటకు, నిలుపుదల చేయుటకు శ్రీ కోర్టు వారికి హక్కులు గలవు.

SCHEDULE FOR THE SALE OF IMMEVOABLE PROPERTY

E.G.Dist., Peddapuram Sub-Division, Peddapuram Mandal, Peddapuram Sub-Registry, Peddapuram Municipality, Peddapuram Village, Zeroyiti dry, Town S.No.2-8-439, Ac.38-62 Cents full in which Ac.34-00 Cents of Land converted subsequently in the said Ac.34-00, Ac.21-15 Cents of Land divided into house sites plots by the Director of Town and Country Planning, Hyderabad vide C.No. 1121/08/R confirmed by L.P.No.58/2009/R in which plots 221, 222, 223, 224 and 148 of vacant house sites bounded by:

Plot No. 221 Bounded by:
East: Plot No. 224. ***South:*** Plot No. 223. ***West:*** Town site to some extent, Plot No. 222 to some extent. ***North:*** Proposed Lay Out Site.

Plot No. 222 Bounded by:
East: Plot No. 223. ***South:*** 40 feet width Road. ***West:*** Hill to some extent, 40 feet width road to some extent. ***North:*** Town Site.

Plot No. 223 Bounded by:
East: Plot No. 224. ***South:*** 40 Feet width Road. ***West:*** Town site to some extent, Plot No. 222 to some extent. ***North:*** Plot No. 221.

Plot No. 224 Bounded by:
East: Plot No. 225. ***South:*** 40 feet width Road. ***West:*** Plot No. 221 and 223. ***North:*** Proposed Lay Out Site.

Plot No. 148 Bounded by:
East: 40 feet width Road. ***South:*** Cement Road. ***West:*** Plot No. 149 and 150. ***North:*** Plot No. 147.

Entire Properties with in the boundaries with all easement rights.

Petitioner's Value for items 1 to 5 is Rs.10,00,000/-
Amin Value for items 1 to 5 is Rs.90,00,000/-
J.Dr.'s Value is not given.

As per 5 E.C.s Dt.9-12-2021, issued by Sub-Registrar Office Peddapuram, These Plots were mortgaged to Andhra Bank at Bhimavaram, W.G.Dist. on 31-3-2012 by the 1st J.Dr. and Others. Hence these Properties will be sold in auction SUBJECT TO THE above MORTGAGE DEBT, if it is existence, and the intending bidders must note and raise the bid amount, and the highest bidder bound to discharge the above mortgage debt. If any in existence due to Andhra Bank, Bhimavaram, W.G.Dist.

D.V.S.S.RAMACHANDRA RAO,
Advocate for D.H.R.,
Peddapuram. Cell: 99856 91536

స్థిరాస్థి బహిరంగము వేలము ప్రకటన

In The Court Of The Addl. Junior Civil Judge : Peddapuram
E.P.No. 44/2021
in O.S.No. 70/2021

Between:
Venna Vijaya Chakravarthi
...D.Hr. /Plaintiff
AND
1) Karri Sarojini Devi and Others
...J.Dr's /Defendants

పై నెంబరు అమలు గ్రంథములో, వారంటు బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ చూపిన స్థిరాస్థులను పైన తెలిపిన శ్రీ కోర్టు వారు, పైన తెలిపిన శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు, పై శ్రీ కోర్టు వారి ప్రాంగణంలో, కోర్టు వారి షరతుల ప్రకారం **ది.15-02-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు బహిరంగముగా వేలము వేయుదురు.** కావలసిన వారు కోర్టు వారి వద్దకు వచ్చి వేలము పాటలోపాల్గొని, పాడుకొని, క్రియము పొందవచ్చును. వివరములు కోర్టు వారి ఆఫీసులో లభించును. పాటలో హెచ్చుపాటదారు, పాట సొమ్ము చెల్లించిన పిదప, గడువు లోగా వేలము సర్టిఫికెట్ తీసుకొని, గడువులోగా ఆస్థి అప్పగింత పొందవలెను. క్లైము పిటీషనులు ఏదైననూ దాఖలయినచో, విచారణ అనంతరము సదరు పిటీషను పై తీర్పుననుసరించి మరలా వేలపు చర్యలుకు గాని, లేదా వేలము సర్టిఫికెట్లు హెచ్చు పాటదారులకు జారీ చేయుటకు గాని ఉత్తర్వులు జారీ కాగలవు. వేలమును కొనసాగించుటకు, నిలుపుదల చేయుటకు శ్రీ కోర్టు వారికి హక్కులు గలవు.

SCHEDULE FOR THE SALE OF IMMEVOABLE PROPERTY

E.G.Dist., Peddapuram Sub-Division, Peddapuram Mandal, Peddapuram Sub-Registry, Peddapuram Municipality, Peddapuram Village, Zeroyiti dry, Town S.No.2-8-439, Ac.38-62 Cents full in which Ac.34-00 Cents of Land converted subsequently in the said Ac.34-00, Ac.21-15 Cents of Land divided into house sites plots by the Director of Town and Country Planning, Hyderabad vide C.No. 1121/08/R confirmed by L.P.No.58/2009/R in which plots 221, 222, 223, 224 and 148 of vacant house sites bounded by:

Plot No. 221 Bounded by:
East: Plot No. 224. ***South:*** Plot No. 223. ***West:*** Town site to some extent, Plot No. 222 to some extent. ***North:*** Proposed Lay Out Site.

Plot No. 222 Bounded by:
East: Plot No. 223. ***South:*** 40 feet width Road. ***West:*** Hill to some extent, 40 feet width road to some extent. ***North:*** Town Site.

Plot No. 223 Bounded by:
East: Plot No. 224. ***South:*** 40 Feet width Road. ***West:*** Town site to some extent, Plot No. 222 to some extent. ***North:*** Plot No. 221.

Plot No. 224 Bounded by:
East: Plot No. 225. ***South:*** 40 feet width Road. ***West:*** Plot No. 221 and 223. ***North:*** Proposed Lay Out Site.

Plot No. 148 Bounded by:
East: 40 feet width Road. ***South:*** Cement Road. ***West:*** Plot No. 149 and 150. ***North:*** Plot No. 147.

Entire Properties with in the boundaries with all easement rights.

Petitioner's Value for items 1 to 5 is Rs.10,00,000/-
Amin Value for items 1 to 5 is Rs.90,00,000/-
J.Dr.'s Value is not given.

As per 5 E.C.s Dt.9-12-2021, issued by Sub-Registrar Office Peddapuram, These Plots were mortgaged to Andhra Bank at Bhimavaram, W.G.Dist. on 31-3-2012 by the 1st J.Dr. and Others. Hence these Properties will be sold in auction SUBJECT TO THE above MORTGAGE DEBT, if it is existence, and the intending bidders must note and raise the bid amount, and the highest bidder bound to discharge the above mortgage debt. If any in existence due to Andhra Bank, Bhimavaram, W.G.Dist.

D.V.S.S.RAMACHANDRA RAO,
Advocate for D.H.R.,
Peddapuram. Cell: 99856 91536